అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 04 నవంబర్ 2023 పేజీలు : 04

మున్సిపల్ టౌన్‌ప్లానింగ్‌లో ఏసిబి ఆకస్మిక తనిఖీలు

- మున్సిపల్ కమిషనర్ సంతకం కూడా ఫోర్జరీ..! - బయటపడుతున్న అక్రమాలు

మున్సిపల్ కార్యాలయం , తనిఖీలు చేస్తున్న దృశ్యం

హిందూపురం, నవంబర్ 3 ప్రభాతవార్త

అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్సుగా పేరొందిన హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో టౌన్‌ప్లానింగ్‌శాఖపై అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఏసిబి సిఐలు ప్రభాకర్, మోహన్‌ప్రసాద్, శాంతిలాల్ ఆధ్వర్యంలో ఏసిబి బృందం నేరుగా టౌన్‌ప్లాన్ విభాగంలోకి ప్రవేశించి రికార్డులు, దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం అర్ధరాత్రి వరకు తనిఖీలు కొనసాగాయి. శ్రీసత్యసాయి జిల్లాలో అతిపెద్ద పట్టణమైన హిందూపురంలో రోజురోజుకు పెరుగుతున్న నిర్మాణాలకు సంబంధించి అనుమతుల కోసం ప్రజలు దరఖాస్తులు చేసుకోగా ఏవేవో తిరకాసులు పెట్టి వారి నుండి లక్షల్లో డబ్బులు గుంజినట్లు టౌన్‌ప్లానింగ్‌శాఖ అధికారులపై తీవ్ర ఆరోపణలు వున్న విషయం తెలిసిందే. సిఐ మోహన్‌ప్రసాద్ మాట్లాడుతూ అవినీతి నిరోధకశాఖ టోల్‌ఫ్రీ నెంబర్‌కు, పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించి తాము ఈ తనిఖీలు చేయడానికి వచ్చినట్లు వివరించారు. ఇదిలా వుండగా ప్రతి ఫైల్‌ను క్షుణ్ణంగా అధికారులు పరిశీలిస్తుండగా పెద్దఎత్తున అక్రమాలు బయటపడినట్లు విశ్వసనీయ సమాచారం. ఓ స్థలానికి సంబంధించి అహుడా అనుమతులు తీసుకున్న ఫైలులో హిందూపురం మున్సిపల్ కమీషనర్ సంతకాన్ని టౌన్‌ప్లానింగ్ శాఖ అధికారులు ఫోర్జరీ చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. అంతేకాకుండా పట్టుగూళ్ల మార్కెట్ బైపాస్‌రోడ్డులో కొన్ని నెలల క్రితం ప్రారంభమైన ఓ హోటల్‌కు అనుమతులు ఇచ్చిన విషయంలో మున్సిపల్ ఖజానాకు భారీ గండి కొట్టినట్లు గుర్తించి అధికారులే విస్తుపోయారు. హోటల్ కోసం రెండంతస్తుల భవనం నిర్మించినప్పటికీ రికార్డుల్లో మాత్రం రేకుల షెడ్డుగా చూపుతూ అనుమతులు ఇచ్చినట్లు గుర్తించారు. ఇలాంటి అవినీతి, అక్రమాలకు సంబంధించి ఆధారాలు సహా అధికారులు సేకరిస్తున్నారు. ఇళ్లు, వాణిజ్య సముదాయాలు మొదలగు వాటికి నిబంధనలు తుంగలో తొక్కి అనుమతి ఇచ్చిన వాటిని స్వయంగా క్షేత్రస్థాయి లో పరిశీలించడం జరుగుతుందని అధికారులు వెల్లడించారు. శనివారం కూడా ఈ తనిఖీలు కొనసాగనున్నాయి. కాగా ఏసిబి అధికారుల దాడులతో మున్సిపల్‌శాఖలోని ఇతర విభాగాల అధికారులు కూడా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కార్యాలయంలో వుంటే ఎందుకు వచ్చిన తలనొప్పి అనుకుంటూ ఫీల్డ్ విజిట్ కారణాలతో తమ తమ విభాగాలకు రాకపోవడంతో కార్యాలయం ఖాళీగా కనిపించింది.

ఎన్నికల నిర్వహణకు మూడంచెల భద్రతకై ప్రత్యేక ఏర్పాట్లు

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఎస్‌పి తదితరులు

శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 03, ప్రభాతవార్త ప్రతినిధి:

రానున్న సార్వత్రిక ఎన్నికలకు మూడంచెల భద్రత కల్పించేందుకై ప్రత్యేక ఏర్పాట్లు రూపొందిస్తున్నట్లు శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు వివరించారు. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానఅదికారి కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో,జిల్లా ఎస్‌పిలతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనా నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌నందు జిల్లాకలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, డిఆర్‌ఓ కొండయ్య, అడిషనల్ ఎస్‌పి విష్ణు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌ద్వారా రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వివరించారు. ఎన్నికలనిర్వహణకు మానవవనరులు, ఎన్నికలసామాగ్రి, సమస్యాత్మక పోలింగ్‌స్టేషన్‌లకు సంబంధించి మ్యాపింగ్, సివిజిల్, అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా కమ్యునికేషన్ ప్లాన్ తితర అంశాలను సమగ్రంగా వివరించారు. జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణకు స్టేట్ ఫోర్స్ నియామక ప్రణాళిక స్ట్రాంగ్ రూం, రిసెప్షన్ సెంటర్ తదితర ప్రాంతాల్లో సెక్యురిటీ ప్లాన్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా శాంతి భద్రతల పర్యవేక్షణ తదితర అంశాలను వివరించారు.

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే

ప్రతి ఇంటికీ ఏడాదికి రూ.1.22 లక్షలు

- బికె.పార్థసారథి - శెట్టిపల్లిలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

కరపత్రాలను అందిస్తున్న బికె , పార్థసారథిని సన్మానిస్తున్న స్థానిక నాయకులు

పెనుకొండ, నవంబర్ 3 ప్రభాతవార్త

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంటికీ ఏడాదికి రూ. 1.22 లక్షలు ఆర్థిక సాయం అందజేస్తామని టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధి లోని శెతట్టి పల్లిలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఇంటిం టికీ వెళ్లి కరపత్రాలు అందజేస్తూ సమస్యలను అడిగి తెలుసు కున్నా రు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఇంట ఇకీ చదువు కునే పిల్లలు ఉంటే ఏడాదికి రూ.15వేలు, ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్స రాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500, దీపం పేరుతో ప్రతి ఇంటికీ ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిం డర్లు, మహిళకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 20 లక్షల మంది నిరుద్యోగులకు నెలకు 3వేల భృతి, ప్రతి రైతు కు ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సాయం తదితర పథకాల ద్వారా ప్రతి ఇం టికీ ఏడాదికి రూ.1.22 లక్షల ఆర్థిక సాయం అందజేస్తామని ప్రజలకు వివ రించారు. ఈ కార్యక్రమంలో యా దవ సాధికార కమిటీ జిల్లా అధ్య క్షులు కేశవయ్య, ముని మడుగు వెంక టరాముడు, సిద్దలింగప్ప, గుట్టూరు నాగరాజు, పెనుకొండ పట్టణ పార్టీ కన్వీ నర్ రవిశంకర్, నాయకులు లక్ష్మి నారాయణరెడ్డి, పోతిరెడ్డి చంద్రకా ంతమ్మ, నాయకులు, అనుబంధ సం ఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం జగనన్న ప్రభుత్వంతోనే సాధ్యం



మాట్లాడుతున్న ఎ మ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గార్లదిన్నె, నవంబర్ 3 ప్రభాతవార్త

.గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శు క్రవారం గార్లదిన్నె మండల పరిధిలోని పాత కల్లూరు, ఎగువపల్లి గ్రామాల్లో శింగనమల నియో జకవర్గం శాసనసభ సభ్యురాలు జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పర్యటించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రతి గ్రామం లోని గడపగడపకు తిరుగుతూ జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ ప థకాలను వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ వారి దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని అధికారు లను ఆదేశించారు. అలాగే రాబోయే రోజుల్లో గాంధీజీ కలలుగన్నటువంటి సమాజాన్ని రూపొందించాలంటే అది జగనన్న ప్రభుత్వంతోనే సాధ్యపడు తుందని అందులో భాగంగానే జగనన్న ప్రభుత్వంలో మహిళలే మహారాణులుగా వెలగాలని ప్రతి సంక్షేమ పథకానికి మహిళలకే కేటాయించే విధంగా రూపకల్పన చేయడం ఎంతో ప్రతిష్టాత్మకమైనటువంటి దృఢ సంకల్పమని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి, మా జీ మార్కెట్‌యార్డు చైర్మన్ నారాయ ణరెడ్డి, మాజీ ఎంపిపి తరిమెల ప్రదీ ప్‌రెడ్డి, నియోజకవర్గ యువ నాయ కులు ఎర్రి స్వామిరెడ్డి, నాగులరెడ్డి, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ సాప ట్ల లక్ష్మి నారాయణ, పాతకల్లూరు చిదం బరె డ్డి, కొండ యాదవ్, చీమల రామ కృ ష్ణ, చీమల కేశవయ్య, పిల్లల రామ కృష్ణ, టోపి ఆంజినేయులు, ఎంపిపి నీ ళ్లపాల వెంకటనారాయణ, బృందావన రామాంజినేయులు, పప్పుమాబు, పిల్లల రవీంద్ర ఫోటో స్టూడియోరఫీ, రెప్పల కాజా, వినోద్‌కుమార్ యాద వ్, ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా శంకరమ్మ, పంచాయితీ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది అంగన్ వాడీ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి వచ్చే ఎన్నికల్లో సింగిల్ డిజిట్ దాటదు

- చంద్రబాబుపై కక్షసాధింపుని ప్రజలు గుర్తించారు - బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె

బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న పల్లె రఘునాథరెడ్డి

నల్లమాడ నవంబర్ 03 ప్రభాతవార్త,

గాల్లో వచ్చిన జగన్ కలవడం ఖాయమని, అవినీతిలో పరాకష్టచేరుకున్న జగన్ వచ్చే ఎన్నికల్లో సింగల్ డిజిట్ కూడ కష్టమేనని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కిన్నారు. శుక్రవారం మండలంలోని దొన్నికోట, రామాపురం గ్రామాల్లో నిర్వహించిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పల్లె రఘునాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ వస్తే అమలు చేయనున్న మినీ మెనిఫెస్టో, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రజలకు ఆదుకొనెందుకు యువత, మహిళలకు ఇచ్చిన హామీలను వివరిస్తూ కరపత్రాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ అవినీతి పరులు రాజ్యం ఏలితే నీతిపరులు జైలు పాలు అవుతారన్న నానుడిని ఆయన గుర్తు చేశారు. వైకాపా ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మిగతా 2 లో

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

- ముఖ్యమంత్రిపర్యటనల కో ఆర్డినేటర్ రఘురాం

ముఖ్యమంత్రి పర్యటనపై దిశానిర్దేశం చేస్తున్న కోఆర్డినేటర్ రఘురాం, ఎంపి,ఎమ్మెల్యేలు, జిల్లాకలెక్టర్, ఎస్‌పి తదితరులు

శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 03, ప్రభాతవార్త ప్రతినిధి:

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఈ నెల 7వ తేదిన పుట్టపర్తి పర్యటించనున్నన్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంగాపని చేసి విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి పర్యటనల కో ఆర్డినేటర్ రఘురాం, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబులు సంయుక్తగా పేర్కొన్నారు. శుక్రవారం వారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు స్పందన సమావేశ మందిరంలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ముందస్తు ఏర్పాట్లపై హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు పుట్టపర్తి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, మడకశిర తిప్పేస్వామి, కదిరి సిద్ధారెడ్డి, రాప్తాడు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, పెనుకొండ శంకర్‌నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్ తదితర జిల్లా ఉన్నతాధికారులు తదితరులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనల కో ఆర్డినేటర్‌రఘురాం మాట్లాడుతూ, పుట్టపర్తి విమానాశ్రయం వద్ద భద్రత కట్టుదిట్టం చేయాలని, ముఖ్యమంత్రికి స్వాగతం పలికేందుకు ఎమ్మెల్యేలతో పాటు పలువురు ముఖ్యప్రజా ప్రతినిధులు హాజరవుతారన్నారు. అధికారులు తమకు నిర్దేశించిన విధులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలన్నారు.

హాజరైన వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు

పిఎంకిసాన్, రైతుభరోసా మొత్తాలను ఇక్కడి నుండి ముఖ్యమంత్రి విడుదల చేయనున్నట్లు తెలియజేశారు. 7వ తేదిన ఉదయం 09:30 గంటలకు పుట్టపర్తి ఏయిర్‌పోర్టుకు విచ్చేస్తారని, అక్కడి నుండి పుట్టపర్తి వైజంక్షన్ పోలీస్ పరేడ్ గ్రౌండ్, రహదారుల వెంబడి పటిష్టమైన బారికెట్లు ఏర్పాటు చేయాలని, ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఏయిర్‌పోర్టులో ముఖ్యమంత్రి రాక, పోకలకు ముఖ్యమైన వారికి పాసులు మంజూరు చేయడం పుట్టపర్తి ఆర్‌డిఓ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి పటిష్ట బందోబస్తు చర్యలుతీసుకుంటారని, కాన్వాయ్‌కు సంబంధించిన వివరాలు, రవాణాశాఖ అధికారి , త్రాగునీటి సౌకర్యం, శానిటేషన్‌ను ఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపాలిటీవారు, వైద్యశిబిరాలు, ఆంబులెన్స్‌లను డిఎంహెచ్‌ఓ సిద్ధం చేసుకోవాలని సూచించారు. ముందస్తు ఏర్పాట్లలో భాగంగా ఆర్‌అండ్‌బి, ట్రాన్స్‌కో, రవాణా ఆర్‌టిసి, డిఎస్‌ఓ, అన్ని సంక్షేమ శాఖల అధికారులు తగు చర్యలు చేపట్టి కార్యక్రమం విజయవంతం చేయుటకు కృషి చేయాలన్నారు. లబ్ధిదారులతో పాటు ప్రజలు కూడా స్వచ్ఛంధంగా పాల్గొనే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని,ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, పిఆర్‌ఎస్ఇ గోపాల్ రెడ్డి, డిఎంహెచ్‌ఓ డా.కృష్ణారెడ్డి, డిసిహెచ్‌ఎస్ డా.ఎం.టి.నాయక్, డిసిఓ కృష్ణానాయక్, జిల్లా పరిశ్రమల అధికారి చాంద్‌బాష, పట్టుపరిశ్ర శాఖ జెడి పద్మమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, సర్వేఅండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ, ఎపిఎంఐపి పిడి సుందర్శన్, జిల్లా ఉద్యానశాఖ అధికారి చంద్రశేఖర్, ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, డిపిఓ విజయ్‌కుమార్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నిర్మలజ్యోతి, సిపిఓ విజయ్‌కుమార్, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఖయ్యుం, చేనేత జౌళిశాఖ అధికారి రమేష్‌బాబు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

"జగనన్నకు చెబుదాం"కు అపూర్వ స్పందన

- ప్రజా స్పందనగా 105 అర్జీలు..., అర్జీల పట్ల అధికారుల స్పందనకై ఎదురుచూపులు...
- అర్జీదారులుగా మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్-2, సిపిఐ కౌన్సిలర్ తదితర ప్రజాప్రతినిధులుతో పాటు జనసేన,వామపక్ష పార్టీల శ్రేణులు
- ఫిర్యాదులలో జిల్లాలో 2వ స్థానంలో గుంతకల్లు... ఏం చేస్తున్నారంటూ మున్సిపల్ కమీషనర్ పనితీరుపై ఆగ్రహం
- సిపిఐ పార్టీ శ్రేణులతో వాగ్వాదంకు దిగిన పోలీస్ యంత్రాంగం

" జగనన్నకు చెబుదాం " కార్యక్రమంలో ప్రసంగిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తదితర అధికారులు

గుంతకల్లు, నవంబర్ 03 ప్రభాతవార్త

రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం ఆదేశాల ఉత్తర్వుల మేరకు జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షణలో ప్రజా సమస్యల ఆరాతో వాటి పరిష్కారంకై నిర్వహిస్తున్న " జగనన్నకు చెబుతాం " కార్యక్రమం గుంతకల్లు పట్టణ, మండల ప్రాంతాల ప్రజల నుండి అపూర్వ స్పందన వచ్చిందని అధికారులు పేర్కొంటున్నారు. శుక్రవారం స్థానిక టిటిడి కళ్యాణమండపంలో గుంతకల్లు ఆర్‌డిఓ శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమితో పాటు డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డిల స్వయం పర్యవేక్షణలో నిర్వహించిన జిల్లా,స్థానిక అధికారుల సమక్ష్యంలో " జగనన్నకు చెబుదాం " కార్యక్రమంలో ప్రజల నుండి 105 అర్జీలు అందినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిపిఓ అశోక్‌కుమార్‌రెడ్డి,సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డు ఎడి రూప్లానాయక్, డిసిహెచ్ ఎస్ పాల్ రవికుమార్,వ్యవసాయశాఖ జెడి ఉమా మహేశ్వరమ్మ, డిఎస్‌ఓ శోభారాణి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ఇహషాన్ భాషా, పిఆర్‌ఎస్ఇ భాగ్యరాజ్‌లతో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులుపాల్గొన్నారు. ఇదిలా ఉండగా సదరు కార్యక్రమంలో అర్జీల స్వీకరణతో స్థానికంగా ఆయా అర్జీదారులు తమ సమస్యల పరిష్కారంలో అధికారుల స్పందనకై ఎదురుచూపులుగా ఉన్నట్లు బాహాటంగా పేర్కొంటున్న తీరులేకపోలేదు. ఈక్రమంలో సదరు కార్యక్రమంను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలస్థాయిలో " జగనన్నకు చెబుదాం " కార్యక్రమం ద్వారా జిల్లా స్థాయి అధికారుల హాజరుతో ప్రజాసమస్యలను త్వరితగతిన పరిష్కారంకు మార్గదర్శకంగా ఉంటుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. " జగనన్న ఆరోగ్య సురక్ష పథకం " పూర్తి అయిన తదుపరి వారంలో రెండు రోజులు సదరు కార్యక్రమం నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నామని, గ్రీవెన్స్ ఉంటే వీలైనంత వరకు ప్రజల సమస్యల పరిష్కారంకు మండలాధికారుల సమక్ష్యంలోనే చర్యలు తీసుకుంటామన్నారు. అధికారుల వద్దకు రాకుండా ప్రజలు తమ సమస్యల పరిష్కారంలో భాగంగా విడుదలలో జరుగుతున్న సమస్యపై స్పందించి

అర్జీదారుల నుండి ఫిర్యాదులపై వివరాలను సేకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి,పోలీసు అధికారి సిఐతో వాగ్వాదంకు దిగిన సిపిఐ పార్టీ శ్రేణులతో పరిష్కారం చేస్తున్న ఆర్‌డిఓ శ్రీనివాసరెడ్డి

" జగనన్నకు చెబుదాం " కార్యక్రమం ట్రోల్ ఫ్రీ నెంబర్ 1902కు ఇంటి నుండే ఫిర్యాదు అందించే విదంగా ప్రభుత్వం ఓ సువర్ణ అవకాశం కల్పించారన్నారు.

ప్రస్తుత కార్యక్రమంలో భాగంగా... స్వయంగా అధికారపార్టీ ప్రజాప్రతినిధులు అర్జీల అందచేత :

అధికారపార్టీ ప్రజాప్రతినిధులు ప్రధానంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్. భవాని, మున్సిపల్ వైస్ చైర్మెన్-2 సి.బి.నైరుతిరెడ్డిలు వేర్వేరుగా తమదైనశైలిలో జిల్లా కలెక్టర్‌ను కలుసుకుని వుప్పగుచ్చంలను అందచేసి పట్టణ ప్రజాసమస్య లంటూ అర్జీలను సమర్పించిన వైనం కొసమెరు పు. సదరు కార్యక్రమంలో భాగంగా వారు అర్జీల సమర్పించిన వైనంపై పాత్రికేయులతో మాట్లాడుతూ పట్టణంలో రాబోవు వేసవిలో మంచినీటి సమస్య పట్ల ప్రజల దాహార్తిపై ప్రత్యేక దృష్టి సారించి నీటి పట్టణ ప్రజలను ఆదుకోవాలని అర్జీలను ఇవ్వడం జరిగిందన్నారు. ఈక్రమంలోనే సిపిఐ పార్టీ కౌన్సిలర్ బోయలక్ష్మి తన అర్జీ ద్వారా తన వార్డులోని అభివృద్ధి పనులు తదితర పలు ప్రజాసమస్యలపై స్పందించాలని కలెక్టర్‌ను కోరారు. కాగా సదరు కార్యక్రమంలో ప్రధానంగా ప్రజలు తమవంతు మిగతా 2 లో

వార్త జాతీయ దినపత్రికకు
రిపోర్టర్స్ కావలెను
అశేష పాఠకుల ఆదరాభిమానాలందుకున్న వార్త జాతీయ దినపత్రికకు ఈ క్రింది సెంటర్లలో రిపోర్టర్లు కావలెను.
తాడిపత్రి రూరల్, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు, వజ్రకరూరు
: అర్హతలు : డిగ్రీ ఉత్తీర్ణులై, స్థానికులై ఉండాలి.
వయస్సు 40 సం॥ల లోపు
ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా & 3 పాస్‌పోర్టు సైజు ఫోటోలతో 04-11-2023న ఉదయం 10 గం॥లకు ఈ క్రింది చిరునామాలో హాజరుకాగలరు
వార్త ప్రాంతీయ కార్యాలయం
డిసిఎంఎస్ కాంప్లెక్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రక్కన, అనంతపురం.
: బ్యూరో : 9848997171
: బ్రాంచ్ మేనేజర్ : 9848996402

నివాళులర్పించి...సంతాపం తెలిపిన..వైకాపా నాయకులు

డి.హిరేహాళ్ నవంబరు 3 ప్రభాతవార్త

నివాళులు అర్పిస్తున్న వైకాపా నాయకులు

వైకాపా నాయకులు నల్లబండ్ల వంద్రప్ప, నాగయ్య ల మాతృమూర్తి అంజినమ్మ(85) అనారోగ్యంతో బాధపడుతూ కరా ్నటక బళ్ళారి పట్టణంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఆమై మరణించిన సమాచారం అందుకున్న రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి కోడలు అలేఖ్య వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి, సర్పంచి శ్రీనివాసులురెడ్డి, వైకాపా నాయకులు పులకుర్తి చంద్ర తదితరులతో కలసి డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని మృతురాలి స్వగృహం చేరుకుని ఆమె భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను వారు పరామర్శించి మంచి వ్యక్తి మా ఆత్మీయురాలు మృతి చెందడం బాధాకరంగా ఉందని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని తమ ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేశారు. నివాళులు అర్పించినవారిలో మైనార్టీ నాయకుడు రహంతుల్లా, పట్టేగారి శ్రీనివాసులు, సర్పంచి మల్లికార్జున, ఖాశీంపీర, శివ తదితరులు ఉన్నారు.

కబ్జా దారుల నుంచి అంబేద్కర్ భవన స్థలాన్ని కాపాడండి

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్ ప్రభుత్వ కాలేజ్ రోడ్డు రాఘవేంద్ర హోటల్ పక్కన గల అంబేద్కర్ స్థలాన్ని కబ్జాకు గురైంది. మాదిగ సీనియర్ నాయకులు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా గత 20 సంవత్సరాల నుంచి కాపాడుతున్న స్థలాన్ని కళా ్యణదుర్గం నియోజకవర్గం మాదిగల ఆత్మగౌరవాన్ని కాపాడాలని మా ప్రాణాలుసైతం అడ్డుపెట్టిన అంబేద్కర్భవనం నిరి ్మంచుకుంటామని కళ్యాణ దుర్గం తహశీల్దార్‌కి సర్వే చేయమని వినతిపత్రం ఇవ్వడంజరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ సీనియర్‌నాయకులు కులసంఘనాయకులు పాల్గొన్నారు.

దేవాలయానికి వస్తు సామాగ్రి అందజేత

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త

వస్తు సామాగ్రిని అందజేస్తున్న దృశ్యం

పట్టణంలోని శ్రీ అక్కమాంబ దేవాలయానికి 7 బేసాన్లు 20 ప్లేట్లు డజన్ గ్లాసులు అక్కుమాంబ దేవాలయ చైర్మన్ రాముకి అనంతపురం వాసులు రమణారెడ్డి, అందించడంతో దాత కుటుంబ సభ్యులకు ఆలయ చైర్మన్ రాము ధన్యవాదాలు తెలిపారు.

అనారోగ్యంతో మృతిచెందిన శీనప్పకు ఆర్థికసాయం అందించిన కన్వినర్ శ్రీరాములు

బ్రహ్మసముద్రం నవంబర్ 03 ప్రభాతవార్త,

ఆర్థికసాయం అందిస్తున్న కన్వినర్

మండలంలోని కుర్లగుండ గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుడు బోయ శీనప్ప ఇటీవల అనారోగ్యంలో మృతి చెందిన విషయం తెలుసుకొన్న తెదేపా మండల కన్వినర్ శ్రీరాములు కళ్యాణదుర్గం తెదేపా ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు ఆదేశాలమేరకు శుక్రవారం కుర్లగుండకు వెళ్ళి కుటుంబసబ్యులను పరామర్శించి ధైర్యంచెప్పి ఆర్థికసాయంకింద కుటుంభసభ్యులకు రూ5000 సాయం అందించారు, ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెళ్ళి పేరుతో విధ్యార్థుల జీవితాలను నాశనం చేయద్దు -సర్పంచ్ వనిత

బ్రహ్మసముద్రం నవంబర్ 03 ప్రభాతవార్త,

బాల్యవివాహాలపై ప్రచారం చేస్తున్న దృశ్యం

పెళ్ళి పేరుతో విధ్యార్థినుల జీవితాలను నాశనం చేయద్దుఅంటూ సర్పంచ్ మల్లేల వనిత అన్నారు. మండలంలోని సస్ కొండాపురం గ్రామంలో పంచాయితీ కార్యదర్శి అనిత సచివాలయ సిబ్బందితో కలిసి సర్పంచ్ అడపిల్లలువున్న ఇంటి దగ్గరకువెళ్ళి చదువుకొనే వయస్సులో అడపిల్లలకు పెళ్ళిచేసి జీవితాలను నాశనం చేయవద్దని తలిదండ్రులకు అవగాహన కల్పించారు. అడపిల్లల చదువు ఇంటికి వెలుగు అటువంటి చదువును మాన్పించి బాల్యవివాహారు చేస్తే పెళ్ళిపైన అవగాహనలేక కాపురాలు నాశనం అవుతున్నాయని ప్రచారం చేశారు.

రైతులు మండల సహకార బ్యాంకు అధికారులతో సమావేశం

బెలుగుప్ప, నవంబర్ 3 ప్రభాతవార్త

మాట్లాడుతున్న సహకార బ్యాంకు అధ్యక్షులు శివలింగప్ప

మండల కేంద్రంలో సహకార బ్యాంకు అధికారులు రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సహకార బ్యాంకు అధ్యక్షులు శివలింగప్ప అధ్యక్షత వహించారు. కళ్యాణదుర్గం బ్రాంచ్ మేనేజర్ హనుమంతరాయుడు, ఫీల్డ్ ఆఫీసర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో 26 సహకార బ్యాంకుల్లో బెలుగుప్ప సహకార బ్యాంకు లాభాల్లో ఉందని, ప్రతి రైతు వాణిజ్య పంటలకు, వ్యాపారస్తులకు టూవీలర్స్, ఫోర్ వీలర్స్ మోటారు సైకిళ్లకు వాహనాలకు లోన్లు మంజూరు చేస్తామని తె లిపారు. అందులో భాగంగా రైతులు సకాలంలో రుణాలు రెన్యూవల్ చేస్తే, వాతావరణ భీమా వంటివి కూడా రైతుల ఖాతాల్లోకి జమా అవుతుందని తెలిపారు. ఎరువులకు కూడా రుణాలు అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం శివలింగప్ప మాట్లాడుతూ.. మండలంలోని సహకార బ్యాంకు రైతులు సకాలంలోనే రుణాలు చెల్లిస్తున్నారని, వచ్చిన రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాటిల్ నాగిరెడ్డి, మాజీ సర్పంచు వన్నూరుస్వామి, ఎంపిటిసి ఈశ్వర్, గాంగ్యానాయక్, పాండురంగ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

15వవార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష

హిందూపురం టౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

సాధిక్‌ను సన్మానిస్తున్న డాక్టర్ బాష

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 15వవార్డు ఇందిరానగర్ అర్బన్ క్లీనిక్ సెంటర్ వద్ద శుక్రవారం ఆ వార్డు కౌన్సిలర్ షాజియా ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార ్యక్రమాన్ని ప్రతి ఇక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన ్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా పట్టణ ఏ బ్లాక్ కన్వీనర్‌గా సాధిక్ ఎంపికైన సందర్భంగా డాక్టర్ బాష సిఎం సాధిక్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, జెసిఎస్ జిల్లా కన్వీనర్ మారుతిరెడ్డి, వైసిపి పట్టణ ఏ బ్లాక్ కన్వీనర్ సాదిక్, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ ్బంది పాల్గొన్నారు.

తేనేటి విందులో పాల్గొన్న దీపికా వేణు

హిందూపురం టౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త

మధుమతిని కలిసిన దీపికావేణు

హిందూపురం వైసిపి నాయకురాలు చౌలూరు మధుమతి ఆహ్వానం మేరకు శుక్రవారం హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికా, వేణురెడ్డిలు ఆమె స్వగృహంలో తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు నాగమణి, సుధాకర్‌రెడ్డి, బాబురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ జగనన్న లక్ష్యం

- వైస్‌చైర్మన్ జబీవుల్లా

హిందూపురం, నవంబర్ 3 ప్రభాతవార్త

ప్రసంగిస్తున్న వైస్‌చైర్మన్ జబీవుల్లా

ఆంధ్ర ప్రదేశ్ ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారని మున్సిపల్‌వైస్ చైర్మన్ జబీవుల్లా పేర్కొన్నారు. పట్టణంలోని 26వవార్డులోని నింకంపల్లి అర్బన్ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జబీవుల్లాతో పాటు మరో మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి హాజరయ్యారు. జబీవుల్లా మాట్లాడుతూ దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ప్రతి ఇంటిని పరిశీలన చేసి వైద్యం అందిస్తున్న బృహత్తర ప్రణాళికకు జగనన్న శ్రీకారం చుట్టారని కొనియాడారు. బలరామిరెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాలకు వైద్యం అందని ద్రాక్షగా కాకుండా అందుబాటులో వుండేలా ఈ పథకం ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ నౌషాద్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థికి అభినందనలు

విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, నవంబర్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని నర్సాపురం గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బి.వరుణ్‌కుమార్ వాలీబాల్ పోటీల్లో నెగ్గిన రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాలాజీ మాట్లాడుతూ.. 2/11/2023లో అనంతపురం జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎస్‌జిఎఫ్ అండర్-14లో వాలీబాల్‌లో అత్యధికంగా ప్రతిభ కనబర్చినారని 9/11/2023 తేదిన రాష్ట్రస్థాయిలో ఆడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ హేమావతి, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

"జగనన్నకు చెబుదాం"కు అపూర్వ స్పందన

మొదటిపేజి తరువాయి.. అర్హులుగా హౌసింగ్, నీటి సమస్యలపై ఎక్కువగా మున్సిపల్ పరిధిలో అనేక అర్జీలు అందుతున్న వైనంలో కలెక్టర్ స్పందించి అక్కడ ఉన్న మున్సిపల్ కమీషనర్ మల్లికార్జునపై ఆగ్రహం వ్యక్తం చేయడం గమనార్హం. తన పర్యటన కార్యక్రమంలో గుంతకల్లు పరిధిలో ఫిర్యాదులుగా అర్జీలు

మున్సిపల్ వైస్‌చైర్మెన్ -2 సిబి నైరుతిరెడ్డి అందించిన పట్టణ ప్రజాసమస్య అర్జీను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి.

పట్టణంలో నీటిసమస్యంటూ వినతిగా అర్జీను సమర్పించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని.

జిల్లాలో 2వ స్థానంగా అందుతుండటం మీ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది చేస్తున్న విధుల నిర్వాకం నిర్లక్ష్యంతో కూడిన వైనం ఏంటని మున్సిపల్ కమీషనర్ పనితీరుపై ఆమె తనదైనశైలిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పట్టణంలో నీటి సమస్య, హౌసింగ్, ప్రభుత్వ భూ ఆక్రమణలపై, దోనిముక్కల ప్రాంతంలో పేదప్రజలకు కేటాయించిన స్థలాల ఆక్రమణలుగా పలువురు అధికారపార్టీ వైకాపా శ్రేణులతో పాటు కార్యకర్తలుగా ఆక్రమంగా ఆక్రమణలతో భూదందా చేస్తున్నారంటూ జనసేన, సిపిఐ,సిపిఎం పార్టీలతో పాటు వివిధ ప్రజా సంఘాల శ్రేణులు పలు అర్జీలను అందచేస్తూ కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

వైసీపీకి వచ్చే ఎన్నికల్లో సింగిల్ డిజిట్ దాటదు

మొదటిపేజి తరువాయి.. ఉందని, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత ్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్న విషయం ప్రజలందరికి తెలుసునని ఇటువంటి ప్రయత్నాల్లో ప్రజల వద్ద ముఖ్యమంత్రి, మంత్రులు,ఎమ్మెల్యేలు చులకనగా మారారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాకు చుక ్కలు చూపించేందుకు అంత సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును రాష్ట్రంలో కాక దేశ, విదేశాల్లో కూడ ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తున్నారని, ఇతర రాష్ట్రాల్లో, విదేశాల్లో ఐటీ, ఇతర ఉద్యోగులు, ప్రజలు రోడ్లపైకి వచ్చి చంద్రబాబుకు మద్దతు తెలుపుతున్నారని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు ముఖ్యమంత్రి జగనమోహన్‌రెడ్డి వ్యవస్థలన్నింటిని తన గుప్పట్లో పెట్టుకొని ఒక నియంతలా పాలన చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలేశంకర, కేశవరెడ్డి, పెద్దప్పయ్యనాయుడు, బుట్టినాగభూషణంనాయుడు, ప్రసాద్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అమర్నాత్‌రెడ్డి, బాబావలి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇంటి స్థలంతో పట్టాలను ఇవ్వండి...

- అధికారులకు ఎన్నిమార్లు వినతులను సమర్పించినా ఫలితం శూన్యం..- సిపిఐ పార్టీ పట్టణ కమిటీ

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమికు అర్జీ సమర్పిస్తూ సమస్యలను వివరిస్తున్న సిపిఐ పార్టీ శ్రేణులు

గుంతకల్లు, నవంబర్ 03 ప్రభాతవార్త

పట్టణ పరిధిలో పలు ప్రాంతాలలో సొంతింటి కల సాఫల్యత లేమిగా అద్దెలు చెల్లిస్తూ జీవనాలు సాగిస్తున్న ప్రజలకు ఇంటి స్థలంతో పట్టాలను ఇవ్వాలని సిపిఐ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక టిటిడి కళ్యాణమండపంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " జగనన్నకు చెబుదాం " కార్యక్రమంలో భాగంగా వారు అర్జీను దాఖలు చేస్తూ జిల్లా కలెక్టర్ ఎం.గౌతమికి విన్నవించారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల మేరకు పట్టణంలో పలు ప్రాంతాలలో అర్హులుగా ఉన్న ప్రజలకు సొంత ఇల్లు లేమిగా అద్దెలు చెల్లిస్తూ జీవనాలు సాగిస్తున్నారన్నారు. ఎసిఎస్ మిల్లు స్థలాలలో శ్రీలంక కాలనీవాసులు, షికారీ కాలనీ,బెంచికొట్టాల, పోర్టర్‌లైన్,మోదినాబాద్, ప్రశాంతినగర్,బిటి పక్కిరప్పకాలనీ,స్వీపర్స్ కాలనీ, సత్యనారాయణపేట,రాజేంద్రనగర్, తిలక్‌నగర్,కాలువగడ్డ తదితర ప్రాంతాలలో అద్దెలు చెల్లిస్తూ పలువురు అర్హులైన లబ్దిదారులు ఉన్నారని వారికి ఇంటి స్థలాలను ఇవ్వాలన్నారు. గతంలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలతో నిరసన,ధర్నా కార్యక్రమాలను చేపట్టినా స్థానికంగా పాలకులు, అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏదిఏమైనా సదరు కార్యక్రమంతో అర్హులకు ప్రాధాన్యతగా ప్రజలను న్యాయం చేయాలని తమ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నామన్నారు. సదరు కార్యక్రమంలో అర్జీలను సమర్పించుకునేందుకు విచ్చేస్తున్న తమను రూరల్ సిఐ మహేశ్వరరెడ్డి అడ్డుకోవడంతో పాటు బెదిరింపు కవ్వి ంపు చర్యలకు పాల్పడిన తీరుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తమ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎస్.గోపినాథ్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్‌లతో పాటు పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

క్లాప్ ఆటో డ్రైవర్ల సిబ్బంది వేతనాల చెల్లింపులో జాప్యంపై చర్యలు తీసుకోండి

- ఎఐటియుసి శ్రేణులు

గుంతకల్లు, నవంబర్ 03 ప్రభాతవార్త

గుంతకల్లు పురపాలక సంఘం పరిధిలో చెత్త సేకరణలో భాగంగా క్లాప్ ఆటో డ్రైవర్ల సిబ్బంది వేతనాల జాప్యంపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమిని ఎఐటియుసి శ్రేణులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న " జగనన్నకు చెబుదాం " కార్యక్రమం నిర్వహణలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమికు అర్జీ ఇస్తూ సమస్యను వారు వివరించారు. గత 5మాసాలుగా క్లాప్ డ్రైవర్లకు వేతనాలను చెల్లింపులో జాప్యం చేస్తున్నారని, సదరు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా వారి జీవనాలు దుర్భరంగా మారుతున్నాయన్నారు. సదరు కాంట్రాక్టర్ నియామకంపై చర్యలుగా కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే వారికి పండుగల, వారాంతపు సెలవులు వెసలుబాటు చర్యలతో పాటు ఉద్యోగ భద్రతతో కూడి వారి వేతనాలు ప్రభుత్వం నిర్ణయించిన రూ.18,500లను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కూడా మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున దృష్టికి తీసుకు వచ్చిన వైనం లేకపోలేదని ఆమె దృష్టికి తెచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తలారి సురేష్,ఆటో యూనియన్ శ్రేణులు మాతయ్య,చిన్న,సాయి,జిలాన్‌లతో పాటు మరో 20మంది శ్రేణులు పాల్గొన్నారు.

మండలంలోని రైతుల సమస్యలపై స్పందించి ఆదుకోవాలి

- సిపిఐ పార్టీ గుంతకల్లు మండల సమితి

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమికు రైతాంగం పట్ల సమస్యలపై అర్జీను సమర్పిస్తూ వివరిస్తున్న సిపిఐ పార్టీ గుంతకల్లు మండల సమితి సభ్యులు.

గుంతకల్లు, నవంబర్ 03 ప్రభాతవార్త

మండలంలోని గ్రామీణ ప్రాంతాల రైతాంగం పట్ల రైతన్నల సమస్యలపై ప్రస్తుత పరిస్థితులను అవగతం చేసుకుని స్పందించి ఆదుకోవాలని సిపిఐ పార్టీ గుంతకల్లు మండల సమితి సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక టిటిడి కళ్యాణమండపంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " జగనన్నకు చెబుదా ం " కార్యక్రమంలో భాగంగా వారు అర్జీను సమర్పించి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమికు సమస్యలపై ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా వారు తెలిపిన వివరాల మేరకు వజ్రకరూరు మండలంలోని రాగులపాడు గ్రామం పరిధిలో ఉన్న హంద్రీనీవా కాలువకు తూము ఏర్పాటుతో గుంతకల్లు మండలంలోని వివిధ గ్రామీణ ప్రాంతాల చెరవులకు నీటి విడుదల చర్యలు తీసుకుని రైతాంగంను ఆదుకోవాలన్నారు. ప్రస్తుతం అనావృష్టి కారణంగా రైతాంగం పట్ల పంటల సాగులో రైతులు నష్టపోతున్నారని మండలంను కరువు మండలంగా ప్రకటించి, కరువు భత్యంను అందించి రైతన్నలను ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల కారణంగా పశుగ్రాసం కొరత, నీటి సమస్యలతో పాటు వారి జీవనాలు దుర్భరం కానుండటంతో వలసలకు పోతున్నారని, తక్షణం వారికి సహాయం అందించి వలసల నివారణ చర్యలు చేపట్టారన్నారు. పలు ప్రాంతాలలో నీటిలో ఫ్లోరిడ్ శాతం ఎక్కువగా ఉన్న తీరులో ప్రజలకు ఆరోగ్య సమస్యలతో సతమతమౌతూ ఆసుపత్రులకు చేరుకుని ఉన్న ఆస్థులను తాకట్టు పెట్టుకునే ధీనస్థితికి చేరుకు ంటున్న తీరుందని, వాటి సమస్య పరిష్కారం చూపాలన్నారు. హంద్రీనీవా నీటి విడుదల జనవరి వరకు కొనసాగించి రైతాంగంను ఆదుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అర్హులైన పేదలైన నివాసితులకు 3సెంట్ల స్థలంను కేటాయింపులతో ఇంటి నిర్మాణం చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సమితి కార్యదర్శి పి.రామురాయల్, సహాయ కార్యదర్శి రామాంజినేయులుతో పాటు ఉమర్,గురుస్వామి,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 1136 కేంద్రల్లో ప్రశాంతంగా ముగిసిన సెస్ పరీక్ష

నారేపల్లిలో జరుగుతున్న సెస్ పరీక్షలను తనిఖీ చేస్తున్న డైట్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపక బృందం

కొత్తచెరువు, నవంబర్ 03, ప్రభాతవార్త

శ్రీసత్యసాయిజిల్లా వ్యాప్తంగా నేషనల్ అసెస్‌మెంట్ సర్వేలో భాగంగా రాష్ట్ర అభ్యసన సామర్థ్య పరీక్ష (సెస్) 1136 కేంద్రాల్లో ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి తెలియజేశారు. ఈ పరీక్ష ఆయా కేంద్రాల్లో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాలకు సంబంధించి 3,6,9 తరగతుల 28,391 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 26,199 మంది విద్యార్థులు 92.28 శాంత హాజరైనట్లు తెలియజేశారు. జిల్లా విద్యాశిక్షణ సంస్థ విద్యార్థులు ఈ పరీక్షకు ఫీల్డ్ ఇన్విజిలేటర్లుగా వ్యవహరించారన్నారు. కొత్తచెరువు మండల పరిధిలోని నారేపల్లి గ్రామంలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్టేట్ అసెస్మెంట్ పరీక్షలను డైట్ ప్రిన్సిపాల్ రామకృష్ణ అధ్యాపక బృందం తనిఖీ చేయడం జరిగింది.

అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

పుట్టపర్తి, నవంబర్ 3, ప్రభాతవార్త

డిఆర్‌ఓకు వినతిపత్రం సమర్పిస్తున్న తెదేపా నాయకులు

శ్రీసత్యసాయి జిల్లాలో ఉన్న 32 మండలాలకు గాను 21 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందని, మిగిలిన 11 మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని తెదేపా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నందు డిఆర్ఓ కొండయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ, మిగిలిన 11 మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించడంతో పాటు తగిన నివారణచర్యలను ప్రభుత్వం చేపట్టాలని , వలసల నివారణకు ఉపాధి హామీ పనులను విస్తృతం చేయాలని, ఖరీఫ్ సీజన్లో నష్టపోయిన పంటలకు రూ.50 వేల రూపాయల చొప్పున ఇవ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా క్యాదర్శి సామకోటి ఆదినారాయణ, మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు సయ్యద్ బాషా, బిసిసెల్ జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల ఉమాపతి యాదవ్, పీటల రమణ, అంజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రహదారికి అడ్డంగా మరుగుదొడ్డి నిర్మాణం వద్దు...

- పురపాలక సంఘంలో పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంపుదల ముద్దు...

- గుంతకల్లు పట్టణ పౌరుల సంక్షేమ సంఘం

గుంతకల్లు, నవంబర్ 03 ప్రభాతవార్త

గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని రహదారిలో అడ్డంగా మరుగుదొడ్డి నిర్మాణంను నిలుపుదల చేయాలని, ప్రజలకు ఇబ్బంది లేమిగా ఉన్న పాతబస్టాండ్ పరిసరాల్లో ఏర్పాటుకు సన్నాహాలు చేపట్టాలని సిపిఎం పార్టీ అనుబంధ సంస్థ అయిన గుంతకల్లు పట్టణ పౌరుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక టిటిడి కళ్యాణమండపంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక " జగనన్నకు చెబుదాం " కార్యక్రమంలో భాగంగా అర్జీను దాఖలు చేస్తూ జిల్లా కలెక్టర్ ఎం.గౌతమికి వారు విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో జనాభా సంఖ్య గణనీయంగా హెచ్చుగా ఉందన్నది జగమెరిగిన సత్యం. నిత్యం రద్దీగా జనసంచారంగా ఉన్న ప్రాంతంగాను, రోగుల పాలిట కల్పతరువుగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి అతిసమీపంలో రోగులుగా వైద్యసేవలను పొందుతున్న తీరులో భాధ్యతాయుతంగా వైద్య ఆరోగ్య సిబ్బంది 24గంటలు శ్రమిస్తూ విధులను నిర్వహిస్తున్న తీరులో సదరు ప్రాంతంలో మరుగుదొడ్డి నిర్మాణాలు చేపట్టిన తీరులో గుంతకల్లు పురపాలక సంఘం అధికారుల నిర్ణయాలు హేయంగా ఉన్నాయన్నారు. సదరు ప్రాంతంలో కాకుండా ప్రజల సంచారం తక్కువగా ఉన్న పాతబస్టాండ్ ఏరియా ప్రాంతంలో స్థలం కేటాయింపులో మమకారం చూపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈక్రమంలోనే పట్టణంలో పరిశుభ్రతల నిర్వహణలో పారిశుధ్య కార్మికుల సంఖ్య తక్కువగా ఉండటం, పట్టణ విస్తీర్ణత ఎక్కువగా ఉన్న తీరులో నూతనంగా కార్మికుల సంఖ్య పెంపుదల అనివార్యమన్న సత్యాన్ని అధికారులు గుర్తించక పోవడం శోచనీయమన్నారు. ఏదిఏమైనా పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన ఆవశ్యకతపై ప్రాధాన్యత చూపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే పట్టణ శివారులోని హ

టీచర్ల సస్పెన్షన్‌ను ఎత్తి వేసినందుకు కృతజ్ఞతలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త

టీచర్ల సస్పెన్షన్లను ఎత్తివేయడానికి కృషి చేసిన అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. గత నెల 28న రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ జిల్లా పర్యటనలో అనంతపురం వైఎస్ఆర్ మున్సిపల్ పాఠశాలలో పని చేస్తున్న టీచర్ భాగ్యలక్ష్మి, ఆత్మకూరు మండలం పియాలేరులో పని చేస్తున్న టీచర్ జయ మణిలనుని సస్పెండ్ చేయడం జరిగిందని, అనంతపురం ఎంఈఓ-1, ఆత్మ కూరు ఎంఈఓ-1లకు, నెహ్రూ మున్సిపల్ స్కూల్ పిఎస్ హెచ్ఎం గంగా ధర్‌లకు అధికారులు ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ ప్రేమ్ చేశారని తెలిపారు. బాధిత ఉపాధ్యాయులు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్‌ను సంప్రదించగా వెంటనే అనంతపురం ఎంఎల్ఏని ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఓబులేసు కలిసి సమస్యను వివరిం చడం జరిగింది. వెంటనే ఎంఎల్ఏ స్పందించి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణతో ఫోన్‌లో మాట్లాడడం జరిగిందని, దీంతో సస్పెండ్ అ యిన ఉపాధ్యాయులు మంత్రిని కలవగా ఆయన వెంటనే సస్పెండ్ అయిన ఉపాధ్యాయుల సస్పె న్షన్లను ఎత్తివేసి, ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ ప్రేమ్ చేసిన ఉపాధ్యాయులు, ఎంఇఓల చార్జెస్ కూడా డ్రాప్ చేయవలసిందిగా జెడి సర్వీసెస్ మువ్వ రామలింగం ద్వారా డిఇఓని ఆదేశించడం జరిగింది. సస్పెన్షన్ ఎత్తి వేయించడంలో చొరవ తీసుకొని సానుకూలంగా స్పందించిన ఎంఎల్ఏకు ఏపిటిఎఫ్ నాయకులు కృతజ్ఞతలు తెలియ జేశారు.

బి.నరసింహులు

ఎస్సీ, ఎస్టీ జేఏసి సంఘాల ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ అధికారికి ఘన సన్మానం

గార్లదిన్నె, నవంబర్ 3 ప్రభాతవార్త

గార్లదిన్నె ఎస్సీ, ఎస్టీ ప్రజా సంఘాల జెఏసి ఆధ్వర్యంలో పూలమాలలతో, బొకేలతో ఘనంగా సన్మానించారు. అందులో భాగంగా అనంతపురం డివిజన్ లోని ఎస్సీ, ఎస్టీ భూములు గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి సమస్యను వెంటనే సానుకూలంగా పరిష్కరి స్తామని చెప్పడం జరిగింది. ఇందువెంట ఎస్సీ, ఎస్టీ, ప్రజా సంఘాల జెఏసి చైర్మన్ డి.రవిరాజ్, రాష్ట్ర జెఏసి వర్కింగ్ ప్రెసిడెంట్ జి. మల్లికార్జున, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్లు ఎస్‌కె.తిరుపాల్, నెరమెట్ల ఎల్లన్న, ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర సమాఖ్య అధ్యక్షులు మద్దల చెరువు మల్లి, ఎస్సీ, ఎస్టీ ప్రజా సంఘాల జెఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొర్రపాడు రమణ, వడియంపేట ఆంజినే యులు, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయ కులు చెన్నకేశవ, జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు ముచ్చుకోట శివయ్య, పాలచెర్ల ముత్యాలు, వడియంపేట విశ్వనాథ్ బిజెపి ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి, కొత్తపల్లి ఆది, వడియంపేట సుబ్బారాయుడు, శింగనమల మండల ప్రాధాన కార్య దర్శి నరేంద్ర కనంపల్లి గో పాల్, మార్తాడు రాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఘనంగా సన్మానించారు.

రెవెన్యూ డివిజనల్ అధికారిని సన్మానిస్తున్న దృశ్యం

దేవాదాయ భూములను కాపాడటానికే అధికారులు ఆక్రమణ గుడిసెలను తొలగించారు

గార్లదిన్నె, నవంబర్ 3 ప్రభాతవార్త

దేవాదాయ భూములను కాపాడడానికే అధికారులు ఆక్రమణ గుడిసెలను తొలగించారు. గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో నవంబర్ 1వ తేదిన క్షేత్రపాల నరసింహస్వామి దేవాలయానికి చెందినటువంటి భూమిలో కొందరు అక్రమంగా దేవాదాయ శాఖకు చెందినటువంటి అధికారు లు దేవుని భూములు ఎలాంటి ఆక్రమణలకు గురికాకుండా భవిష్యత్తులో దేవుని దూప దీప నైవేద్యాల కొరకు ఈ భూములను ఎన్నో సంవత్సరాల నుంచి కాపాడుతూ వస్తున్నటువంటి వాటిలో ఆక్రమించుకొని గుడిసెలు వేసుకోవా లని కొందరు దర్జాగా గుడిసెలు వేసుకోవడంతో అధికారులు వాటిని తొలగిస్తే ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి హస్తంతో నిందలు వేయడం సమం జసం కాదని ఆ దేవాదాయ చెందినటువంటి ట్రస్టు చైర్మన్ పిల్లల రామకృష్ణ, కమిటీ సభ్యులు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మేము దేవాలయం భూములు దేవుని పూజ కొరకే ఉపయోగి స్తామన్నాం తప్పా ఎక్కడైనా మేము దేవుని భూములను కబ్జా చేసి నట్లు నిరూపిస్తే వదులు కోవడానికి ఎప్పటికైనా సిద్ధమేనని వారు నిజాలు తెలుసుకుని మాట్లాడాలని వారు తెలియజేశారు.

మాట్లాడుతున్న ట్రస్టు సభ్యులు

గ్రంథాలయాలకు పుస్తకాలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ అనంతపురంలో అధ్యక్ష, కార్యకర్తల అధ్యక్షతన గ్రంథపాలకులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. తదుపరి 2023-2024 సంవత్సరానికి సంబంధించి రీడర్స్ ఆన్ డిమాండ్ పుస్తకాలు 2,45,333 విలువ చేసే పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఐజి ఆర్ఎస్ అమ్మిరెడ్డి అనంతపురం డివిజన్ విచ్చేసి జిల్లాలోని వివిధ శాఖల గ్రంథాలయాలకు పుస్తకాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ సందర్భంగా పుస్తకాలను సద్వినియోగం చేసుకుని ఎక్కువ సంఖ్యలో గ్రంథాలయాలకు పాఠకులు వచ్చేలా చూడాలని డిఐజి కోరారు. గ్రంథాలయ పుస్తకాలను జాగ్రత్తగా కాపాడాలని వాటిని భవిష్యత్తు తరాల వారికి ఉపయోగపడేలా గ్రంథాలయ సంస్థ అధికారులు జాగ్రత్త వహించాలని డిఐజి కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పి.రమ, మాజీ చైర్మన్ ఎల్ఎం.ఉమామోహన్‌రెడ్డి, సంస్థ అధ్యక్షులు ఎల్ఎం .ఉమా మోహన్‌రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, రమణ మీనాక్షి, ఫౌండేషన్‌వారు, ఉప గ్రంథాలయ అధికా రి సుబ్బరత్నమ్మ, జిల్లాలోని వివిధ శాఖల గ్రంథాలయ అధికారులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పుస్తకాలను అందజేస్తున్న దృశ్యం

జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కోసం దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా బలహీనమైన/వెనుకబడిన వర్గాలకు చెందిన కుటుంబ వార్షికాదాయము రూ.8.00లక్షలకు మించని అభ్యర్థులకు ప్రభుత్వం జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం అనే కొత్త పథకాన్ని ప్రవేశ పెట్టిందని, యుపిఎస్‌సి నిర్వహించే ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షల్లో అర్హత సాధించిన వారి కోసం నగదు ప్రోత్సాహకంగా ఆర్థిక సహాయం అందించడం కోసం ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన వారికి లక్ష నగదు ప్రోత్సాహం, మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన వారికి రూ.50,000 నగదు ప్రోత్సాహకం అందిస్తారని బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023లో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అర్హులైన అభ్యర్థులకు లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం కోసం ఇప్పుడు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. అభ్యర్థులు పోర్టల్లో సూచించిన వెబ్ లింక్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తును నమోదు చేసి నింపాలని కోరారు.

నిరుపేద కుటుంబానికి అమ్మ చేయూత - వ్యవస్థాపకుడు తరిమెల రమణారెడ్డి

శింగనమల, నవంబర్ 3 ప్రభాతవార్త

పేదరికంతో రోడ్డున పడిన ఓ అభాగ్య కుటుంబానికి అమ్మ సొసైటీ అండగా నిలిచింది. మరోసారి మానవత్వాన్ని చాటుకున్న తరిమెల రమణారెడ్డి ఆ కుటుంబానికి అండగా నిలవడంతో ఊపిరి పీల్చుకున్నారు. మండల కేంద్రంలోని ఓ నిరుపేద కుటుంబం దిక్కులేని స్థితిలో ఉండటంతో ఆ కుటుంబంలోని పెద్ద వీరన్న (43) బేల్దారి పని చేసుకుంటూ తన భార్య శాంతి, పిల్లలు జితేంద్ర, హర్షిత, వీరేంద్ర, తన తల్లిని పోషిస్తూ చాలి చాలని కూలితో కుటుంబాన్ని పోషిస్తున్నారు. విధి వక్రీకరించి వీరన్న గత సంవత్సరం నుంచి అనార్యోం భారిన పడి మంచానికే పరిమితం కావడంతో తన పెద్దకొడుకు జితేంద్ర శింగనమల మండల కేంద్రంలో దినపత్రిక పేపర్‌బాయ్‌గా పని చేసుకుంటూ 1300 రూపాయల సంపాదనతో తన తండ్రికి మందులు, కుటుంబ పోషణ, ఒక పూట తిని, ఒక పూట పస్తులుంటూ బ్రతుకు సాగిస్తున్న తరుణంలో వీరన్న ఆరోగ్యం క్షీణించి వారం క్రితం చనిపోయారు. దిక్కుతోచని స్థితిలో భార్య, ముగ్గురు పిల్లలు, ముసలి తల్లి అనాథలుగా మిగిలిపోవడంతో ఇంటి పెద్ద దిక్కును కో ల్పోవడంతో ఒక పక్క పిల్లల చదువులు నిలిచిపోవడంతో, మరో పక్క ఆర్థికంగా చితికిపోయి చేతిలో చిల్లి గవ్వ లేక చివరికి కర్మ కాండలు చేసుకోలేని దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబ విషాధం గురించి తెలుసుకున్న అమ్మ సంస్థ అధ్యక్షులు తరిమెల రమణారెడ్డి శుక్రవారం వారి ఇంటికి వెళ్లి కర్మకాండకు సరిపోయే ఖర్చుతో పాటు రూ.40వేల నిత్యావసర సరుకులు, రూ.10వేల కుట్టు మిషన్ పిల్లల చదువుల ఫీసులకుగాను 40వేల నగదు, ఆ కుటుంబానికి అందించారు. పిల్లల చదువులు ఆగిపోకూడదని అమ్మ సంస్థ తరుపున భవిష్యత్తులో కూడా ఆ పిల్లలకు, కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇవ్వడంతో ఆ కుటుంబం ధైర్యంగా ముందుకు వెళ్లి జీవనం సాగిస్తామని అమ్మ సంస్థ అధ్య క్షులు తరిమెల రమణారెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సాయం అందిస్తున్న తరిమెల రమణారెడ్డి

రాష్ట్రంలో సిఐడి ఓవర్ యాక్షన్

- వైసీపీ సామాజిక యాత్ర చేపట్టడం సిగ్గుసిగ్గు - చంద్రబాబుకు వస్తున్న ఆదరణతో జగన్‌లో గుబులు
- విలేకర్ల సమావేశంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్

కదిరి, నవంబర్ 3 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డైరెక్షన్‌లో రాష్ట్రంలో సిఐడి ఓవర్ యాక్షన్ చేస్తోందని శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ ధ్వజమెత్తారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబుపై ఎన్ని అక్రమ కేసులు బనాయి ంచినా చివరికి గెలిచేది న్యాయమేనని, ఇది గుర్తుంచుకుంటే మంచిదని హితవు పలికారు. రాష్ట్రంలో వైకాపాకు అనుబంధంగా కొంత మంది అధికారులు పని చేస్తున్నారని, అందులో భాగంగా సిఐడి అధికారులు అత్యుత్సాహంతో ఎద్దు ఈనింది, దూడ గాడెకు కట్టెయండి అన్న సామెత అన్నట్లు తూచా తప్పకుండా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. సిఐడి చీఫ్ ఏఏజిలు బాధ్యతలు విస్మరించి ఢిల్లీలో ప్రెస్ మీట్ నిర్వహిస్తారని ప్రశ్నించారు. నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి పాటుపడిన చంద్రబాబునాయుడు ఎటువంటి తప్పు చేయకపోయినా అడ్డమైన ఆరోపణలు చేస్తూ ఆయనపై రోజుకో కేసు నమోదు చేసి జగన్ పైశాచిక ఆనందం కోసం సిఐడి అధికారులు వ్యవహ రిస్తున్న తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని విమర్శించారు. ఇసుక, మైనింగ్, మద్యం ద్వారా వేల కోట్ల అక్రమ సంపాదనకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రులు పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణలపై సిబిఐ విచారణ చేపడితే వాస్తవాలు బయటికి వస్తాయన్నారు. గత ప్రభుత్వంలో పేదలకు ఉచి తంగా ఇసుక ఇవ్వడం నేరమా అని సూటిగా ప్రశ్నించారు. ప్రజల్లో చంద్ర బాబుకు వస్తున్న ఆదరణకు సైకో జగన్ ఆ పార్టీ నాయకుల్లో గుబులు పట్టుకుందని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు. అపద్దపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి అభివృద్ధిని గాలికి వదిలేసి సిగ్గు శరం లేకుండా సామాజిక యాత్ర చేప ట్టడం సిగ్గు చేటు అన్నారు. ప్రతియేటా జాబ్ క్యాలెండర్, మద్య పాన నిషేదం, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన మహిళలకు 45 సంవ త్సరాలకే పింఛన్, వారంలో సిపి ఎస్ రద్దు హామీ, ప్రత్యేక హోదా వంటి హామీలు ఏమయ్యాయో తెలపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నాలుగు దిక్కులు నలుగురు రెడ్ల కనుసన్నల్లో అన్ని నడుస్తున్నాయని చెప్పుకోవడానికే సామాజిక యాత్ర చేపడుతున్నారని ఆరోపించారు. సామాజిక యాత్ర కాదు అని జగన్ భజన యాత్ర అని దుయ్యబట్టారు. వైకాపా ఎన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో అధికారం టీడీపీదే అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

వల్లెపు సోమశేఖర్

రైతులకు సమీక్షా సమావేశం

- సహకార సంఘం బ్యాంక్ నుండి సేవలు సద్వినియోగం చేసుకొండి - మేనేజర్ మహాలక్ష్మీ

నల్లచెరువు, నవంబర్ 3, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయం నందు శుక్రవారం అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకార సంఘం మేనేజర్ మహాలక్ష్మీ ముఖ్యఅతిథిగా పాల్గొని పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా డబ్బులు ఎలా ఖర్చు పెట్టాలో వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. డబ్బులు పొదుపు చేయాలని ఒక మనిషికి బాధ్యత అనేది ఏర్పడుతుందని, ఏ విధంగా మా బ్యాంక్ వద్ద సేవలు, క్రాప్ లోన్‌లు, ద్విచక్రవాహనాలు, ఫోర్‌వీలర్‌లు, గొర్రెలు, జెర్సీ ఆవులు, గేదెలు, ఆధార్‌లింక్, జీవనజ్యోతి ఇనూ ్సరెన్స్, బంగారు ఆభరణాలపై అర్హత కలిగిన రైతులకు లోన్‌లు సదుపాయాలు కల్పిస్తోందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిఈఓ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు సహకార సంఘాల ద్వారా కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మానికి సూపర్‌వైజర్ మల్లికార్జున, శ్రీనివాసులు, పవన్, సహకార సంఘం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న సహకార సంఘం బ్యాంక్ మేనేజర్ మహాలక్ష్మీ

మండల రైతులతో సమావేశం ఏర్పాటు - ఎఒ

యాడికి, నవంబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని ఆయా రైతు భరోసా కేంద్రాల్లో శుక్రవారం రైతులతో మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాష సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం వర్షాలు తక్కువగా వున్నందువల్ల సాగులో వున్న శనగపంట పరిస్థితిపై చర్చి ంచారు. అనంతరం వేముల పాడు రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయాధికారి సమావేశమై యాడికి మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించడం జరిగిందని, అన్ని రైతు భరోసా కేం ద్రాల పరిధిలో సాగు చేసిన రైతులు బ్యాంకు ఖాతాలను నమోదు చేస్తున్నామని, రైతులు తమ భూమి పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు పాసు పుస్తకం జిరాక్స్ కాపీలను ఆయా రైతు భరోసా కేంద్రాల్లో అందచేయాలన్నారు. చిరుధాన్యాలైన జొన్న, కొర్ర పంటలను ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేయనున్నట్లు, డబ్బులు కూడా మూడు రోజుల్లోనే రైతులకు అందిస్తామని పేర్కొన్నారు. కొర్ర మద్దతు ధర క్వింటాలు 2500 రూపాయలు, జొన్న మద్దతుధర క్వింటాలు 3225 రూపాయలు, పత్తి పంటను కూడా మద్దతు ధరతో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. పత్తి మద్దతు ధర క్వి ంటాలు 7020 రూపాయలకు ప్రభుత్వానికి అమ్మదలు చుకున్న రైతులు ఆయా రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకుంటే వెంటనే ప్రభు త్వం కొనుగోలు చేసి మూడు రోజుల్లో సంబంధిత రైతు ఖాతాల్లో డబ్బు జమ చేయడం జరుగుతుందని ఎఒ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములపాడు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, రైతులు, గ్రామ వ్యవసాయ అధికారి సతీష్, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయాధికారి మహబూబ్‌బాష

వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరైన రమేష్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్,

నవంబర్ 3 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణం పుట్లూరు రోడ్డులోని ఎఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం జరిగిన ఓ వివాహ రిసెప్షన్ వేడుకకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

వధూవరులతో రమేష్‌రెడ్డి

వివాహ వేడుకలకు హాజరైన జె.సి దివాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్,

నవంబర్ 3 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలం తిమ్మనచెరువు గ్రామ సమీపంలోని కొండపై వెలసిన శ్రీవజ్రగిరిలక్ష్మీ నరసింహస్వామి ఆలయ కల్యాణమండపంతో పాటు తాడిపత్రి మండలం రావివెంకటాంపల్లి గ్రామంలోని ఆంధ్రనాంచారమ్మ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం జరిగిన వివాహ వేడుకలకు మాజీ ఎంపి జె.సి దివాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జె.సి నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు వున్నారు.

వధూవరులతో జె.సి దివాకర్‌రెడ్డి

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 3 ప్రభాతవార్త

పట్టణంలో శుక్రవారం జరిగిన పలు వివాహ వేడుకలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూ తన వధూవరులను ఆశీర్వదిం చా రు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేతో పాటు పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

- టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

కదిరి,

నవంబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయ డుతోనే సాధ్యమని, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 15వ వార్డులో పర్యటించి రాజ మహేంద్ర వరంలో ప్రకటించిన మినీ మేనిఫెస్టో అంశాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్లామని అపద్దాల హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని గాలికి వదిలేసి ఇష్టానుసారంగా పాలన కొనసాగిస్తున్నారని ఆరో పించారు. వైకాపా ప్రభుత్వంపై ప్రజలు విసిగి పోయారని గట్టిగా బుద్ధి చెప్పేడానికి సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డైమండ్ ఇర్ఫాన్, బాబ్‌జాన్, కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్

ఎలక్ట్రికల్ మోటార్ కేబుల్ దొంగలు అరెస్ట్

-14 రోజులు రిమాండ్ విధించిన కోర్టు

నల్లచెరువు, నవంబర్ 3, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న పొలాలల్లో ఉన్న ఎలక్ట్రికల్ మోటార్ కేబుల్‌లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలిం చడం జరుగుతోంది. ఇందులో భాగంగానే కదిరి రూరల్ సిఐ జి. వెంకటేశ్వర్లుకు రాబడిన సమాచా రం మేరకు ఇటీవల రఘునా థరెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు ఇతర రైతుల పొలాల్లో ఉన్న ఎలక్ట్రికల్ మోటార్ కేబుల్‌ను కట్ చేసి దొంగలించిన నింధితులు సి.ఇంద్రసేనారెడ్డి, ఎస్.శ్రీని వాసులు సన్నాఫ్ గంగులప్ప, బి. శ్రీనివాసులు సన్నాఫ్ శంకరాఛారి, దేవరింటి శ్రీనాథ్‌రెడ్డి, కుంట్లపల్లి కిష్టప్పలను శుక్ర వారం మండల పరిధిలోని చెరువువాండ్లపల్లి గ్రామం వద్ద ఎస్సై కె.ఎస్ లింగన్న అరెస్ట్ చేసి నింధితు లను జెఎఫ్‌సియం కోర్టుకు హాజరుపరచగా కోర్టు నింధితులకు 14 రోజులు రిమాండ్ విధించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

నింధితులను అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకొని చూపుతున్న ఎస్సై, సిబ్బంది

జనగామ జోన్‌లోని 7 మండలాలకు ఇన్‌చార్జ్‌గా షేక్‌బాబ్‌జాన్

నంబులపూలకుంట, నవంబర్ 3, ప్రభాతవార్త:

తెలంగాణా రాష్ట్రంలోని జనగామ జోన్5కి సంబంధించిన 7 మండలాలను ఎన్‌పికుంట మండలానికి చెందిన బీజేపి నాయకులు షేక్ బాబ్‌జాన్‌ను ఇన్‌చార్జ్‌గా నియమించడం జరిగి ంది. తెలంగాణా స్టేట్ పార్టీ కార్యాల యం నందు శనివారం నిర్వహించిన సమావేశంలో జనగామ నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిసి మోహన్ యం.పి, కర్నాటక సెంట్రల్ మాజీ కేంద్ర మంత్రివర్యులు పొన్నం రెడ్డి కృష్ణ అద్యక్షతన జనగాం జోన్5కి సంబంధించిన 7 మండలాలకు ఇన్‌చార్జ్‌గా నంబులపూలకుంట మండలానికి చెందిన బీజేపి నాయకులు షేక్‌బాబ్‌జాన్‌ను ఎంపిక చేశారు.

సమావేశంలో పాల్గొన్న బీజేపి నాయకులు షేక్‌బాబ్‌జాన్

ప్రత్యేక అలంకరణలో శ్రీరాజరాజేశ్వరిదేవి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 3 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో వెలసిన శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారు శుక్రవారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకు మార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. అదేవిధంగా శ్రీబుగ్గరామలింగేశ్వ రస్వామికి అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వా మి, రామకృష్ణశర్మలు పంచామృతా భిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరిం చారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

శ్రీరాజరాజేశ్వరిదేవిని అలంకరించిన దృశ్యం

ప్రతి ఇంటా సంక్షేమమే జగనన్న ధ్యేయం

తాడిపత్రిరూరల్,

నవంబర్ 3 ప్రభాతవార్త

ప్రతి ఇంటా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లికాలనీలో రెండవ రోజు శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీ వాసులను ఆప్యాయంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలతో పాటు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించారు. వృద్ధులను ఫించన్లు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభి వృద్ధిని ఆయన వివరించారు. అద

రాష్ట్ర ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వర జగనన్న ప్రభుత్వామే

ఇంత మేలు చేసిన ముఖ్యమంత్రిని మళ్లీ ఆశ్వీదీంచాలని ప్రజలను కోరిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, గ్రామంలో ప్రతి కుటుంబానికి జరిగిన మంచిని అడిగితెలుసుకున్న ఎమ్మెల్యే,

సంక్షేమ పథకాల బుక్స్‌ను ప్రజలకు అందిస్తున్న దృశ్యం.

ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిని సన్మానిస్తున్న సర్పంచ్ దంపతులు.

అనంతపురం రూరల్,నవంబర్03ప్రభాతవార్త:
రాష్ట్రంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డినేని ఇంత మంచి చేసిన సిఎంను మళ్లీ ఆశ్వీదించాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రజలను కోరారు. ముందుగా గ్రామంలో రూ.39 లక్షలతో నిర్మించిన రోడ్లు,డ్రైనేజీలను, రూ.32 లక్షలతో పైపులైన్ పనులు,అలాగే రూ.75 లక్షలతో ఇంటింటికి కొళాయి కనెక్షన్లును ఎమ్మెల్యే, సర్పంచ్,స్థానిక,మండల నాయకులతో కలసి ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గం అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి పంచాయితీలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు,స్థానిక,మండల నాయ కులతో కలిసి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకా ష్‌రెడ్డి చేపట్టి గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైకాపా ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుతు న్న యా అన్ని ప్రజలను అడిగి తెలుసుకున్ని ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గురించి వివరించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే తక్కుతుందన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు చూశాము కాని ఏ ప్రభుత్వం లోనైనా నాలుగు సంవత్సరాల కాలంలో ఒక్కో కుటుంబానికి లక్షల రూపా యాలు అకౌంట్‌లో పడ్డాయా అదే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగ అర్హతే ప్రామా ణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ఎలాంటీ అవినీతికి తావులేకుండా నేరుగా మహిళాల ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుంది అన్నారు. ఇలాంటీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి రాబోయే ఎన్నిక ల్లో మీ ఆశీస్సులు కావాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజల్లో ప్రభుత్వానికి ఎంతో ఆదరణ వస్తుందన్నారు. అడుగడుగునా ఆ ప్యాయత, ఆత్మీయ పలకరింపులు జగన్ ప్రభుత్వంలో మాకు ఈ మంచి జరి గిందని ప్రజలే చెప్పుకున్న పరిస్థితి ఉప్పరపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. అదే విధంగా ఉప్పరపల్లిలో 250 మందికి ఇంటీ పట్టాలు అందజేశామన్నారు. జగనన్న కాలనీలో 2 వేల ఇళ్లు నిర్మించడం జరుగుతుందన్నారు. అ నంతరం సర్పంచ్ దంపతులు ఎమ్మె ల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వ ర్‌రెడ్డి,ఎంపిపివరలక్ష్మి ఈశ్వరయ్య, మండల కన్వీనర్ గోవిందరెడ్డి, జెడ్పిటిసి చంద్రకుమార్, కక్కలపల్లి సర్పంచ్ కృష్ణయ్య ,ఆకుతోట పల్లి ఎంపిటిసి కెపి. సోమశేఖర్‌రెడ్డి ఉప సర్పంచ్ బండి రమాదేవి భాస్కర్, పంచాయితీ కార్యదర్శి ప్రేమ్‌కుమార్, విఆర్ఓ జయప్రకాష్, వైకాపా నాయకులు సచివాలయ కన్వీనర్లు, మండల స్థాయి అధికారులు,సచివాలయ సిబ్బంది,వలంటర్లీ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం..ఆలూరు సాంబశివారెడ్డి

పేదలకు పట్టాలు పంపిణిచేసిన ఆలూరు సాంబశివారెడ్డి

బుక్కరాయసముద్రం నవంబర్ 3 ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు పెద్దపీఠవేశారు,దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని పి.కొత్తపల్లి గ్రామంలో 24 మంది పేదలకు ఆయన ఇంటి పట్టాలు పంపిణీచేశారు.ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ మహిళల పేరిట నివేశన స్థలాల పట్టాల పంపిణీ చేయుటం ద్వారా మహిళా సాధికారితకు ప్రభుత్వం పట్టం కట్టిందన్నారు. మహిళలకోసం అనేక సంక్షేమ పథకాలతోపాటు ఇంటి పట్టాలు కూడ వారి పేరు మీదనే అందజేస్తున్నారు.జగనన్న ప్రభుత్వంలో మహిళలను ఆర్థికాభివృద్ధి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నారు.అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో జడ్పిటీసీ నీలం భాస్కర్,వైసిపి నాయకులు, చెన్నంపల్లి రాజశేఖర్‌రెడ్డి, ఆలూరు రమణ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షులు పెద్దవెంకటరెడ్డి, ఎంపిడిఓ తేజోత్స్న, ముత్యాలు శీనా, పూల నారాయణస్వామి, సర్పంచు పార్వతి,వైస్ఎంపీపీ రామ్‌గోపాల్, ఎంపీటీసీ వెంకట లక్ష్మి, జెసిఎస్ కన్వీనర్ పసులూరు బయ పరెడ్డి,హౌసింగ్ ఎఇ రాజశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్ నరేష్, కాలవ నారాయణస్వామి, రోటరీ పురం గంగరాజు,డీలర్ భాస్కర్, భాస్కర్‌రెడ్డి ,వైసిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో విలువలు నింపేందుకు నిస్వార్థ సేవ - చాగంటి కోటేశ్వరరావు వెల్లడి

చాగంటి కోటేశ్వరరావుతో జెఎన్‌టియు రిజిస్ట్రార్ శశిధర్

అనంతపురం, నవంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో
సమాజంలో విలువలను నింపేందుకు నిస్వార్థ సేవ చేస్తున్నాం. సంస్కృతి మూల పరిరక్షణ ధర్మవర్ధిని సంస్థతో సమాజంలో పిల్లల నుంచి పెద్దల వరకు శాంతి భద్రత, ప్రశాంత జీవనం సాగించేందుకు ధర్మ ప్రచారాన్ని చేస్తున్నట్లు ప్రవచన సార్వభౌమ డా.చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం జేఎన్‌టియు విశ్వవిద్యాలయం వసతి గృహంలో పాత్రికేయ సమాశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోమాత, జనక మాత, లోకమాత, భూ మాత నలుగురు అమ్మలతో ఉన్న విశిష్టత, అనుబంధ, మనిషి సంస్కృతి పెంచుకొని ప్రశాంత జీవన ప్రమాణాలను, కుటుంబ విలువను పెంచుకొని అభ్యుదయంలో ప్రయాణించడానికి రెండు రోజులపాటు జేఎన్‌టియు కళాశాల మైదానంలో నవంబర్ 4, 5 రెండు రోజులపాటు ప్రవచనాలు, తల్లి యొక్క గొప్పతనాన్ని వివరించే విధంగా మా తృ పూజ చేస్తున్న ట్లు తెలి పారు. ఆద్యాత్మిక భావ నలతో సమాజంలో విలువలను నింపేందుకు నిస్వార్థ సేవతో ఈ కార్యక్రమం చేసు ్తన్నారని తెలిపారు. అనంతరం ఉప కులపతి ఆచార్య జింక రంగ జనార్ధన్, రిజిస్ట్రార్ ఆచా ర్య సి.శశిధర్, డా.మ మత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్ వి. సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ అరుణ్ క్రాంతి డైరెక్టర్లు, డాక్టర్ ఓం.ప్రకాష్‌లు మర్యా ద పూర్వకంగా కలిశారు.

హెచ్ఎల్‌సీ, జీబీసీ కింద సాగైన పంటలకు నీరిచ్చి కాపాడండి..!

- కర్నాటక నుండి జిల్లాకు అదనంగా నీరు వచ్చేలా చర్యలు తీసుకోండి - హంద్రీనీవా నీటిని హెచ్ఎల్‌సీకు మళ్లించే అవకాశాలు పరిశీలించండి - నియోజకవర్గంలోని బెలుగుప్ప మండలాన్ని కరువు మండలంగా ప్రకటించండి - మంత్రులు అంబటి, పెద్దిరెడ్డి, సలహాదారు సజ్జలను కోరిన మాజీ ఎమ్మెల్యే విశ్వ

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికు వినతి పత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, నవంబర్ 3 ప్రభాతవార్త
ఉరవకొండ నియోజకవర్గంలో హెచ్ఎల్‌సీ, జీబీసీల కింద వేల ఎకరాల్లో సాగైన వివిధ పంటలకు సాగునీటిని అందించి కాపాడాలని కోరుతూ రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి అంబటి రాంబాబు, జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిలను ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. శుక్రవారం విజయవాడలో జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మండల వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డిలతో కలిసి వారిని కలిసి నియోజకవర్గంలో పలు సమస్యలను వారి దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుండి హెచ్ఎల్‌సీకు నీటిని నిలిపివేస్తున్నారని దీంతో వేల ఎకరాల్లో సాగైన వరి, మిరప, పత్తి పంటలు నీరు లేక ఎండిపోతాయని కాపాడేందుకుగాను కర్నాటకలోని తుంగభద్ర జలాశయం అధికారులతో చర్చలు జరిపి జిల్లాకు అదనంగా నీటిని తీసుకురావాలని కోరారు. అది కుదరని పక్షంలో ఆన్ అండ్ ఆఫ్ పద్దతిలోనైనా డిసెంబర్ ఆఖరు వరకు నీటిని అందించాలని కోరారు. హంద్రీనీవా నీటిని హెచ్ఎల్‌సీకు మళ్లించి పంటలు కాపాడే ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం ఉమ్మడి జిల్లా అంతటికీ తాగునీటిని అందించే పీఏబీ ఆర్ జలాశయంలో నీటి నిల్వ తక్కువగా ఉందని వారు దృష్టికి తీసుకువచ్చారు. ఈ పరిస్థితి ఇలాగే ఉంటే వచ్చే వేసవిలో జిల్లా అంతటా తీవ్రమైన తాగునీటి ఎద్దడి నెలకొంటుందని హంద్రీనీవా నీటిని పీఏబీఆర్‌కు తరలించి కనీసం 4 టీఎంసీల మేర నీటిని జలాశయంలో నిల్వ ఉంచేలా చూడాలన్నారు. నియోజకవర్గంలోని 4 మండలాలను కరువు మండ లాలుగా ప్రకటించడం జరిగిందని అయితే తక్కువ వర్షపాతం నమోదైన బెలు గుప్పను కరువు మండ లంగా ప్రకటించలేదని వెంటనే ప్రకటించాలన్నారు. సమస్యలను ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లాలని వారిని విన్నవించినట్లు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి వివరించారు.

పోలీస్‌స్టేషన్‌కి వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయండి

- డిఎస్పీ వెంకట శివారెడ్డి

రికార్డులను, పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలిస్తున్న డిఎస్‌పి తదితరులు

రాప్తాడు, నవంబర్ 3 ప్రభాతవార్త
పోలీస్‌స్టేషన్ వచ్చే బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయా లని డిఎస్‌పి వెంకటశివారెడ్డి అన్నారు. శుక్రవారం రాప్తాడు పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్‌పి, స్టేషన్ పరిసరాలను, పిఎస్ లోని పలు రికార్డులు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, లాకప్ రూమ్‌ను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఏ విధమైన విధులు నిర్వర్తిస్తున్నారని ఎస్ఐ, పి.వై.ఆంజినేయులును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ వెంకట శివారెడ్డి మాట్లా డుతూ.. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్య లను తీర్చాలని, బాధితుల ఫిర్యాదుల పట్ల ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే స్పందించాలని అన్నారు. అదే విధంగా గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు పూర్తి భరోసా ధైర్యాన్నిచ్చేలా పోలీసు అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని, ప్రతి ఫిర్యాదుపై విచారం జరిపి కేసు నమోదు చేయాలని, సమస్యలు సృష్టించే వారిపై ప్రత్యేక దృష్టి సాధించాలని, ప్రజలను తరచూ ఇబ్బంది పెట్టే వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని డిఎస్‌పి వెంకటశివారెడ్డి ఆదేశించారు. ఈ తనిఖీలు ఎస్సై ఆంజినేయులు, స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

బాబుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ

- వచ్చే ఎన్నికలలో టిడిపిని గెలిపిద్దాం - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, నవంబర్ 3 ప్రభాతవార్త
చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ అని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొ న్నారు. నగరంలోని ఎనిమిదవ డివిజన్ రాణి నగర్‌లో భవిష్యత్తుకు గ్యారెంటీ –ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పాల్గొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ భవిష్య త్తు గ్యారెంటీ అంశాలను వివరించి, రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో 120 కోట్లతో 12 రిజర్వా యర్లు నిర్మించి 20 సంవత్సరాల దాకా నీటి సమస్య రాకుండా చేశామని, రాణి నగరంలో నీటి సమస్యను పరిష్కరించామని, నగరంలో రోడ్లను నిర్మించి నగర రూపురేఖలు మార్చమన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్క ఏడాదికి 15వేలు, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500, దీవం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్‌లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 20 లక్షల మంది యువతకు ఉపాధి, నిరుద్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు 3వేలు నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏటా 20వేల ఆర్థిక సాయం, ఇంటింటికి మంచి నీరు పథకం కింద ప్రతి ఇం టికీ రక్షిత తాగునీటి కుళాయి కనెక్షన్, పేదలను సంపన్నులు చేయడానికి ప్రత్యేక పథక రూపకల్పన గురించి ప్రజలకు వివరించారు. ప్రతి యూనిట్, క్లస్టర్, బూత్ ఇన్‌చార్జ్‌లు ప్రతిరోజు మూడు గంటల సమయం వెచ్చించి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లా లన్నారు. కార్యక్రమంలో మారుతిక సమార్‌గౌడ్, ఆదినారాయణ, దేశల్ల మురళీ, బంగి నాగ, గుర్రం నాగభూషణ, గోపాల్‌గౌడ్, బోయపాటి బాలప్ప, జేయం భాష, రాప్తాడు రంగా, దళవాయి వెంకటనారాయణ, పోతుల లక్ష్మినర సింహులు, సుధాకర్ యాదవ్, రంగనాయకులు, అజీబ్, బాబు, సాకే వెంకటేష్, పావురాల శేఖర్, బొమ్మినే ని శివ, కుళ్లాయప్ప, బాబా ఫకృద్దీన్, మదన్, బన్నీ, సృజన్, అజీమ్, మహిళలు విజయశ్రీరెడ్డి, సంఘ తేజశ్విని, జానకీ, శంకరయ్య, కృష్ణవేణి, నూర్జహాన్, దేవి తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ అభివృద్ధిపై ఇద్దరూ మోసం చేశారు

- ప్రజారక్షణ బేరి యాత్రలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్

ప్రజారక్షణ బేరి యాత్రలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్

కదిరి టౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త
వెనుకబడిన రాయలసీమ ప్రాంతాభివృద్ధి విషయంలో అటు చంద్రబాబు నాయుడు, ఇటు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇద్దరు మోసం చేశారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్ విమర్శించారు. సిపిఎం చేపట్టిన ప్రజారక్షణ భేరి యాత్ర ఐదవ రోజుకు చేరుకుంది. శుక్రవారం ఉదయం పుట్టపర్తిలో ప్రారంభమైన యాత్ర నల్లమాడ మీదుగా కదిరి చేరుకుంది. అక్కడి నుంచి అన్నమయ్య జిల్లాలోని మొలకల చెరువుకు చేరుకుంది. ఈ యాత్రకు మద్దతుగా కదిరి పట్టణంలో ప్రజలు ప్రదర్శన చేపట్టారు. వేమారెడ్డి సర్కిల్ నుంచి అంబేద్కర్ విగ్రహం సర్కిల్ వరకు సాగింది. యాత్ర బృందం అంబేద్కర్ సర్కిల్‌కు చేరుకున్నాక అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఎంఎ.గఫూర్ మాట్లాడా రు. వెనుకబండిన రాయలసీమ అభివృద్ధి విషయంలో చంద్రబాబు, జగన్ మోహన్‌రెడ్డి ఇ ద్దరూ మోసం చేశారని విమర్శించారు. కడపలో ఉక్కు పరిశ్ర మ ఏర్పాటు చేస్తామని, అనంతపురం జిల్లాకు హంద్రీనీవా తీసుకొస్తామని, రాయదుర్గం వద్ద కుదురేముఖ్ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని, చిత్తరులో బెల్ పరిశ్రమ ఏర్పాటు చేస్మాతని, కర్నూలులో డిఫెన్స్ ఫ్యాక్టరీ పెడతామన్నారు. ఇందులో ఏ ఒక్క హామీని అమలు జరపకుండా మోసం చేశారని ఆగ్రహం వ్య క్తం చేశారు. రాష్ట్ర నాయకులు దయా రమాదేవి మాట్లాడు తూ.. కాంట్రాక్టు అవుట్‌సోర్సిం గ్ ఉద్యోగులం దరికీ రెగ్యు లరైజ్ చేస్తామని ఎన్నిక లకు ముందు వైసీపీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ అధికా ంలోకి వచ్చాక వాటిని విస్మరిం చాం న్నారు. ఇక నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. విద్యుత్ చార్జీల భారా లను ప్రజలపై మోపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభా కర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ నాయకులు శివనాగవేణి, భాస్కరయ్య, సత్య సాయి జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్, జిల్లా నాయకులు బడా సుబ్బిరెడ్డి, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

ఇది వ్యవస్థ వ్యక్తిగత విమర్శలు వద్దు.. ఎంపీపీ భోగాతి

- పరిష్కారం చూపండి లేకపోతే కలెక్టర్ దృషికి తీసుకెళ్తా.. ఏడిసిసిబి చైర్‌పర్సన్ లిఖిత

అధికారుల తీరును నిరశిస్తున్న ప్రజాప్రతినిధులు.

పామిడి, నవంబర్ 03 ప్రభాతవార్త
ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు సమస్యలను లేవనెత్తుతూ వాటి పరిష్కారానికి అధికారుల సమన్వయంతో ముందుకు సాగాలని కానీ వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి హితవు పలికారు. మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం ఎంపీపీ భోగాతి మురళీమోహన్ అద్యక్షతన ఎంపిడిఓ ప్రభాకర్ ఆద్వర్యంలో శుక్రవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. అజెండా ప్రారంభం ముందు కొందరు సభ్యులు వివిధ శాఖల అధికారులు మాకు విలువ ఇవ్వటం లేదు.. మేము తెలిపిన సమస్యలను పరిష్కరించటంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని, ఇకనైనా తమ పద్దతులను విడనాడి ప్రజాప్రతినిధులుగా మేము లేవనెత్తిన సమస్యలను పరిష్కరించటానికి కృషి చేయాలన్నారు. మరి కొందరు ప్రజాప్రతినిధులు మాత్రం అధికారులు తక్షణం స్పందిస్తున్నారని అందువల్ల వారి సమన్వయంతో మనందరం కలిసి అభివృద్ధి దిశగా పయనించాల్సిన అవసరం ఎంతైనావుందని తెలియజేశారు. దీంతో స్పందించిన ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఇది వ్యవస్థ అని ఇక్కడ కేవలం ప్రజాసమస్యలపై మాత్రమే చర్చించాలని సభ్యలంతా సమస్యలను లేవనెత్తాం.. పరిష్కరించండి అని అంటున్నారని అలా కాకుండా లేవనెత్తిన సమస్యలు పరిష్కారానికి నోచు కున్నాయా.. పరిష్కార దిశగా ఉన్నాయా.. లేదా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందా.. అంటూ అధికారులను సమన్వయం చేసుకుంటూ చర్చించటం ద్వార మాత్రమే అటు లేవనెత్తిన సమస్యలకు పరిష్కారం లభిస్తుంది ఇటు ప్రజల్లో గౌరవం మరింత పెరుగుతుందని సూచించారు. ఇదేక్రమంలో సమావేశాన్ని హాజరైన ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత మాట్లాడుతూ సమావేశంలో తాము లేవనెత్తిన సమస్యలకు అధికారులు పరిషా్కరం చూపటం లేదని ప్రజాప్రతి నిధులు ఆవేదన చెందుతుండటం బాధాకరం అన్నారు. ఇక్కడ సభ్యులు లేవనెత్తిన సమస్యలకు పరిష్కారం లభించకపోతే జిల్లా కలెక్టర్ దృష్టి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేయటం గమనార్హం. వైస్ఎం పీపీలు నక్కా సౌభాగ్యమ్మ, కాయల మహేష్, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అనంతలో గుడికట్ల సంబరాలు

- 19న భారీగా కురుబల సమీకరణ - ఏర్పాట్లను పర్యవేక్షించిన కురువ సంఘ నేతలు

కురుబ సంఘం నేతలు ఏ ర్పాట్లని పరిశీలిస్తున్న దృశ్యం

అనంతపురం, నవంబర్ 3 ప్రభాతవార్త బ్యూరో
అనంతపురం నగరంలో ఈ నెల 19వ తేదిన ఆదివారం పెద్ద ఎత్తున గడికట్ల సంబరాలను నిర్వహించాలని, ఇందుకు జిల్లా వ్యాప్తంగా కురు బలను సమీకరించాలని కురుబ సంఘం నేతలు నిర్ణయించారు. గడి కట్ల ఉత్సవాల్లో భాగంగా అనంతపురం నగరంలో కళ్యాణదుర్గం రోడ్డు నుంచి సప్తగిరి సర్కిల్, తాడిపత్రి బస్టాండ్, శ్రీకంఠం సర్కిల్ మీదుగా భారీ ప్రదర్శన నిర్వహించి కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బహిరంగ సభ నిర్వహించాలని కురువ సంఘం నేత నిర్ణయించారు. ఇందులో భాగంగా శుక్రవారం కురువ సంఘం నేతలు అనంతపురంలోని కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఏర్పా ట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బికె.పార్థ సారధి, రాష్ట్ర కురువ సంఘం మహిళ అధ్యక్షురాలు బుల్లె శివబాల, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్య లు దేవర గుడి జగదీష్, రాష్ట్ర కురువ సంఘం ఎలక్షన్ కమిటీ చైర్మన్ నెమలి వరం ఈశ్వరయ్య, పెనుకొండ కాంగ్రెస్ నాయకుడు కేట్ శ్రీధర్, రాష్ట్ర కురువ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు, అనంతపురం జిల్లా కురువ సం ఘం అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు, అనంతపురం సిపిఐ నాయకులు మల్లికార్జున, రాష్ట్ర కురువ యువజన సం ఘం అధ్యక్షులు బుల్లె లింగప్రసాద్, కళ్యాణ మండపం కమిటీ చైర్మన్ కొన కొండ్ల రాజేష్, తెలుగుదేశం పార్టీ కురువ సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రమణ, ముఖ్య నాయకులు పాల్గొని కార్యక్రమానికి సంబంధించిన స్థల పరిశ్రలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కురువ సంఘం నాయకులు మాట్లాడుతూ.. గుడికట్ల సంబరాలు కార్యక్రమానికి ప్రతి కులస్తుడు పాల్గొని మన సంస్కృతి సాంప్ర దాయాలను ప్రతి ఒక్కరికీ తెలిసేలా ముందుకు వెళ్లాలని ఐకమత్యంగా గుడికట్ల సంబరాలను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

5న జరిగే గడప గడప కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

మాజీ ఎంపిటిసి కిరణ్‌కుమార్‌రెడ్డి.పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా.

మాట్లాడుతున్న మాజీ ఎంపిటిసి కిరణ్‌కుమార్‌రెడ్డి

అనంతపురం రూరల్,అక్టోబర్ 03 ప్రభాతవార్త:
అనంత రూరల్ మండలం కురుకుంట గ్రామ పంచాయితీలో ఈ నెల 5వ తేదిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గడప గడప కార్యక్రమానికి విచ్చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం శుక్రవారం పం చాయితీ కార్యదర్శి హిదయతుల్లా ప్రజాప్రతి నిధులు, సచివాలయ ఉద్యోగులు,వలంటర్లీతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వలంటర్లీ పరిధీలోని ప్రతి కుటుంబానికి ఆదివారం గ్రామంలో జరిగే గడప గడప కార్యక్రమానికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రావడం జరుగుతుందని తెలియజేసి ప్రతి ఒక్కరూ పాల్గొన్ని గడప గడప కార్యక్రమంలో ఎలాంటీ లోటుపాటు లేకుండా విజయవంతం అయ్యాయే విధంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కిరణ్‌కుమార్‌రెడ్డి, ముస్లీం, మై నార్టీ సెల్ అధ్యక్షులు రఫి,ఎంపిటిసి కవిత,ఉప సర్పంచ్ మాధవరెడ్డి, కోష్టన్ మెంబర్ ముస్తఫా,సీనియర్ నాయకులు ఆదినారాయణ,వార్డు సభ్యులు వెంకటేష్‌నాయక్,సచివాలయ ఉద్యోగులు,వలంటర్లీ తదితరులు పాల్గొన్నారు.

నూతన రైతు భరోసా కేంద్రం